

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,4 జులై 2025

8 పేజీలు


## ఘనంగా ఎస్వీఆర్
# 107వ జయంతి వేడుకలు

- ఎస్వీఆర్‌కి భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరతా..ఎంపీ సానా
- పౌరాణిక పాత్రకి రారాజు రంగారావు...ఎమ్మెల్సీ పేరాబత్తుల





**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్య బ్యూరో :**విశ్వ నట చక్రవర్తి, నటసార్వభౌముడు సామర్ల వెంకట రంగారావు 107వ జయంతి వేడుకలు స్థానిక ఐదు బిల్డింగులు ఎస్వీఆర్ జంక్షన్ వద్ద, కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు, కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, సంఘ గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులుగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ విచ్చేసి ఎస్వీఆర్ కాంస్య విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు మీడియాతో మాట్లాడుతూ ఎస్వీఆర్‌కి భారతరత్న ఇచ్చి గౌరవించాలనిఅన్నారు. రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ తప్పకుండా ఎస్.వి.రంగారావుకు సముచితమైన స్థానం కల్పిస్తామని, ప్రతి ఏటా ఎస్వీఆర్ అవార్డ్స్ పేరు మీదగా ఇచ్చేటట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అలాగే భారతరత్న వచ్చేటట్లు కేంద్ర దృష్టి కూడా తీసుకెళ్తా అన్నారు. ఎస్వీఆర్ విగ్రహానికి రంగులు తదితర ఏర్పాట్లు మా సానా సతీష్ బాబు చారిటబుల్ ట్రస్ట్‌కి బాధ్యత వహించేటట్లు చూస్తానని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ

- తరువాయి 2లో..

## అరాచక పాలన నుంచి
# సుపరిపాలన వైపు





- సుపరిపాలనకు తొలి అడుగు..
  ఇంటింటికి సంక్షేమ సందేశం
- ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం
- రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం రామచంద్రపురం మండలంలోని ఓదూరు గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" రెండోరోజు కార్యక్రమం మంత్రి సుభాష్ ప్రారంభించారు. అనంతరం నరసాపురపు పేట, అగ్రహారం, చోడవరం, యనమదల తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం గావించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులతో మాట్లాడి, కుశల ప్రశ్నలు అడిగి,సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం వారితో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు మంత్రి కు అడుగడుగున హారతులు ఇస్తూ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలు అందించి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

- తరువాయి 2లో..

# ప్రభుత్వ ఆదేశాలను పాటించని పాఠశాలపై చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విద్యాహక్కు చట్టం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రయివేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకుకేటాయించిన 25 శాతంఉచిత ప్రవేశాలను ఈనెల9వ తేదీ నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని, ఆదేశాలను పాటించని పాఠశాలపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి హెచ్చరించారు. గురువారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా వ్యాప్తంగాఉన్నప్రయివేట్ పాఠశాలల యాజమాన్యా లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యాహక్కు చట్టం-2009, సెక్షన్ 12(1)సి క్రింద ప్రయివేట్ పాఠశాలలో పేద, బలహీన వర్గాల కుటుంబాల పిల్లలకు 25 శాతం సీట్లు ఉచిత ప్రవేశాలు కల్పించే అంశంపై చర్చించి, ఆదేశాలు జారీ చేశారు.

- తరువాయి 2లో..





## తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా
# సాగు త్రాగు నీటి విడుదల

-జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**తాళ్లపూడి, మేజర్‌న్యూస్ :** గురువారం తాడిపూడి గ్రామంలో గోదావరికి పూజలు నిర్వహించి సారె సమర్పించి పంపు నంబర్-1ను మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ, తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా తూర్పు గోదావరి , ఏలూరు జిల్లాలలోని 14 మండలా ల్లోనీ 130 గ్రామాల్లో స్వయం ప్రవాహం ద్వారా మొదటి దశలో లక్షా 38 వేల ఎకరాల, రెండవ దశలో 68,600 ఎకరాల ఆయ కట్టు కు సాగు నీరు అందనుందనీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు.తూర్పుగోదావరి జిల్లా తాడిపూడిలో ఎత్తిపోతల పథకంలోని పంపును ప్రారంభించడం ద్వారా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం సాయంత్రం సాగు నీటిని విడుదల చేశారు. తాడిపూడి ఎత్తిపోతల పథకంలోని 8 పంపుల ద్వారా గోదావరిలోని నీటిని ఎత్తి తాడిపూడి కాలువ లో పోస్తారు. తద్వారా ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 1,57,000 ఎకరాల ఆయకట్టుకు ఈ ఖరీఫ్ సీజన్ లో సాగునీరు అందించనున్నట్లు తెలిపారు.అదే సమయంలో 5,40,000 జనాభాకు త్రాగునీరు సరఫరా చేయుటకు ప్రతిపాదించినట్లు తెలియ చేశారు. అంతకుముందు తాడిపూడి

- తరువాయి 2లో..

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీను జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్‌ను,

- తరువాయి 2లో..

# ప్రభుత్వ ఆదేశాలను పాటించని పాఠశాలపై చర్యలు తప్పవు

**మొదటిపేజి తరువాయి**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన మూడు వారాలుగా జిల్లాలో నిర్వహించిన గ్రివెన్స్ సెల్ కు విద్యాహక్కు చట్టం క్రింద ఉచిత ప్రవేశాలు కల్పించిన తమ పిల్లలకు ప్రయివేట్ పాఠశాలలు ఏదోఒక కారణం చెప్పి ఉచిత ప్రవేశాలు నిరాకరిస్తున్నాయని ఆందోళన చెందుతూ తల్లిదండ్రుల నుండి పెద్ద సంఖ్యలో పిర్యాదులు అందాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హత కలిగి, లాటరీలో కేటాయించిన ప్రతి పేద విద్యార్థికి ప్రయివేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం, సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాల్సిం దేనని ఆయన స్పష్టం చేసారు. ఈ నెల 10వ తేదీన జిల్లావ్యాప్తంగా పేరెంట్, టీచర్ సమావేశాలు జరుగుతాయని, పేద విద్యార్థులు తల్లికి వందనం పథకం ప్రయోజనాలు కోల్పోకుండా ప్రయివేట్ పాఠశాలలన్నీ ఈలోపున 9వ తేదీ నాటికి అర్హత కగిలిన వారందరికీ ఉచిత ప్రవేశాలు పూర్తి చేయాలని ఆదేశించారు. లాటరీలో కేటాయించిన ఏ విద్యార్థికి ఉచిత ప్రవేశం నిరాకరించినా, అందుకు స్పష్టమైన కారణాలతో సంబంధిత మండల విద్యాధికారికి ప్రయివేట్ యాజమాన్యలు వివరణ సమర్పించాలని తెలిపారు. పాఠశాలలు తెలిపిన అభ్యంతరాలు, కారణాలను పునర్ పరిశీలించి, తిరస్కరించిన విద్యార్థులలో అర్హులను ఎంఈఓలు మరల ఆయా పాఠశాలలకు కేటాయిస్తారని, అటువంటి విద్యార్థులకు పాఠశాలలు తప్పని సరిగా 25 శాతం ఉచిత ప్రవేశాల క్రింద చేర్చుకోవలసిందేనని, ఈ ఆదేశాలను పాటించని ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు గైకోంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విద్యాహక్కు చట్టం క్రింద ఉచిత ప్రవేశాలపై ప్రయివేట్ విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో చేస్తున్న సంప్రతింపులు, ఈ అంశంపై దాఖలైన కోర్టు కేసులపై తీర్పుల మేరకు ప్రభుత్వం ఏ తదుపరి ఉత్తర్వులు జారీ చేసినా అవి అమలులోకి వస్తాయని, ఈ లోపు ప్రస్తుతం అమలులో ఉన్న లా ఆఫ్ ది లాండ్‌ను, ఆదేశాలను ఖచ్చితంగా పాటించాల్సిందేని, లేని పక్షంలో చర్యలను ఎదుర్కొన వలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

సమావేశంలో ప్రయివేట్ విద్యాసంస్థల ప్రతినిధులు యం.విజయకుమార్, సురేష్ లు మాట్లాడుతూ ఉచిత ప్రవేశాలలో ఎదురౌతున్న ఇబ్బందులపై చర్చించేందుకు ఏ జిల్లాలోను లేనివిధంగా కాకినాడ జిల్లాలో ప్రయివేట్ విద్యాసంస్థలతో సమావేశం ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. 2022-23 నుండి గడచిన మూడేళ్లుగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నామని, అయితే ఈ సంవత్సరం ఉచిత ప్రవేశాలపై నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ కానందున యాజమాన్యాలు సంశయానికి గురౌతున్నాయని తెలిపారు. విద్యార్థుల అర్హత నిర్ణయంలో ఎదురౌతున్న ఇబ్బందులను కలెక్టరుకు వివరించారు. ప్రయివేట్ యాజమాన్యాలు తెలిపిన ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి సమర్పిస్తామని, ఈలోగా ఉచిత ప్రవేశాలు కొసాగించి ఈ నెల 9వ తేదీనాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు మరోమారు కోరారు. యాజమాన్యాలు తిరస్కరణకు చూపిన కారణాలను పరిశీలించి వాటిపై నివేదిక తనకు సమర్పిచాలని ఆయన ఎంఈఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ పి.రమేష్, సమగ్రశిక్షాభియాన్ ఎపిసి వేణుగోపాల్, యంఈఓలు, ప్రయివేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**మొదటిపేజి తరువాయి**

జేఎన్టీయూకేలో అతిథి గృహము మరియు సభాప్రాంగణమును పరిశీలించి, అధికారులకు పలు భద్రతాపరమైన సూచనలను చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థు లు, అతిథులు ఎలాంటి అసౌకర్యం ఎదుర్కోకుండా ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు వైస్ ఛాన్సలర్ ప్రసాద్,రిజిస్ట్రార్,ప్రిన్సిపాల్ మోహనరావు, అదనపు ఎస్పి ఏఆర్ ఎస్.శ్రీనివాసరావు,కాకినాడ డిఎస్పీ పాటిల్ మనీష్ దేవరాజ్, పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు మరియు కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ టూ వీలర్స్ మెకానిక్ డే



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అమలాపురం పట్టణంలోని టూ వీలర్స్ మెకానిక్ యూనియన్ శ్రీ వరసిద్ధి వినాయక మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ టూ వీలర్స్ మెకానిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం వద్దకు అధిక సంఖ్యలో టూ వీలర్స్ మెకానిక్‌లు చేరుకుని కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్థానిక మానసిక వికలాంగుల ఆశ్రమానికి మరియు వృద్ధుల ఆశ్రమానికి భోజనాలు అందజేశామని యూనియన్ ప్రెసిడెంట్ జి.రెడ్డి నాయుడు తెలిపారు. అలాగే మోకానిక్స్ సోదరులందరికీ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కూర్మా నరసింహరావు, సెక్రెటరీ కుప్పాల శ్రావణ్ కుమార్, ట్రెజరర్ గోకరకొండ బాల, మెంబర్లు నల్లా శ్రీనివాస్, దంగేటి శ్రీనివాస్, కాంద్రేగుల గోపాలకృష్ణ, గుమ్మళ్ళ శ్రీను, పెదపూడి శ్రీను, పేరాబత్తుల రమేష్, కుడుపూడి రామకృష్ణ, కోలా నాగేశ్వరరావు, అంజూరు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ పాఠశాలలో 3,4,5 తరగతులు కొనసాగించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎస్టీ కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో 3,4,5 తరగతులు కొనసాగించాలని విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేసారు. ఎం.పి.పి. పాఠశాలను సందర్శించిన స్టేట్ టీం కు పాఠశాలలో 3,4,5 తరగతులు కొనసాగించాలని తల్లితండ్రులు విన్నవించారు. మండల కేంద్రం రంపచోడవరం లో ఎన్. టి. ఆర్. కాలనీలో ఉన్న ఎం పి పి పాఠశాలను అమరావతి నుండి వచ్చిన విద్యాశాఖ రాష్ట్ర స్థాయి సభ్యులు మల్లిఖార్జునరావు (ఎ.ఎం.ఒ.), సంధ్య, కోటేశ్వరరావు సందర్శించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, విద్యార్థుల ఎన్రోల్ మెంట్, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు.

తమ పాఠశాలలో 3,4 5 తరగతులు పునరుద్దరించాలని గతంలో 1 నుండి 5 వరకూ ఉండేవని, వాటిని స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ తీర్మానం లేకుండా ఏకపక్షంగా తొలగించారని విద్యార్థిని విద్యార్థుల తల్లింద్రులు రాష్ట్ర కమిటీకి తెలిపారు. దీనితో 3,4,5 వ తరగతి చదువుటకు మా పిల్లలు, మేము ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. 1.5 కిలో మీటరు దూరంలోని స్కూల్‌కు వెళ్లుటకు రంపచోడవరం బస్ కాంప్లెక్ మీదుగా, అంబేద్కర్ సెంటర్ నుండి వెళ్లవలసి వస్తున్నది. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న రోడ్ పై నడవటం, నాలుగ సార్లు రోడ్ దాటవలసి వస్తున్నది. దీంతో మా పిల్లలకు ఏమవుతుందోనని మేము భయబ్రాంతులకు గురి అగుచున్నాము అని, దారిలో కోతులు దాడి చేయటం, వీధి కుక్కలు ఎక్కువగా ఉండటం కూడా మాకు ఇబ్బందిగా ఉంటున్నదని, ఈ విషయమై తాము జిల్లా కలెక్టర్‌కి, ఐటిడిఎ ప్రాజక్టు అధికారికి, జిల్లా విద్యాశాఖాధికారికి తెలియచేసామని కమిటీ చైర్మెన్ కె.ప్రియాంక, వైస్ ఛైర్మెన్ పి.భాగ్యలక్ష్మి, మాజి ఉపసర్పంచ్ కె.ఎల్.ఎన్.గురుప్రసాద్ తెలిపారు. తల్లితండ్రులు, స్కూల్ కమిటి వారి ధరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ రాష్ట్ర కమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్శనలో స్థానిక సిఆర్‌టిలు వెంకటేష్, వెంకన్న దొర పాల్గొ న్నారు.

# ఘనంగా ఎస్వీఆర్ 107వ జయంతి వేడుకలు

**మొదటిపేజి తరువాయి**

పౌరాణిక జానపదాల్లో ఆనాడు ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌కి కూడా నటన లో మెలుకువలు నేర్పిన విశ్వ నట చక్రవర్తి, నటనకే రారాజు ఎస్వి ర్ అని కొనియాడారు. అనంతరం కాపు సద్భావన సంఘం కార్య వర్గం ఇరువురినిశాలువాతో సత్కరించి పూలమొక్కను అందజే శారు. ఈ కార్యక్రమంలో సద్భావన సంఘం కోశాధికారి రంగ నాయకులు ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభి రామయ్య, సలాది మూర్తి, వినాయక మాధవరావు,అడపా ప్రకాష్‌నాయుడు, మాధవ రపు తిరుమలరావు, సలాది శ్రీనివాస్ బాబు, జాయింట్ సెక్రెటరీ దామిశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి బాబి, కొప్పిశెట్టి శ్రీను, ఆర్ రాజా, మీడియా ప్రతినిధి బిందాన సురేష్, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, ఏసు, సోమేశ్వరరావు, కుర్ర చంటిబాబు కూటమి పాల్గొన్నారు.

# అరాచక పాలన నుంచి సుపరిపాలన వైపు

**మొదటిపేజి తరువాయి**

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతీ విద్యార్థికి రూ.15 వేల రూపాయలు, దీపం పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఏట మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగిందన్నారు. 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామ న్నార ు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచి 65 లక్షల మంది లబ్ధిదారులకు అందిస్తున్నామని, 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు, పోలీస్ శాఖలో నియామకాలు చేపట్టామని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చు కుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమ విషయంలో కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తూ గూగుల్,టిసిఎస్, హెచ్సీఎల్, సుజలాన్, కనిజంట్, ఎన్టీపీసీ, టాటా, ఎల్జీ తదితర కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు దక్కిందన్నారు. ఈఇంటింటి ప్రచారంద్వారా ప్రభుత్వ కార్యాచరణపై ప్రజల అభిప్రాయాలను సేకరించడం తోపాటు, అనేక అభివృద్ధి పనులకు సంబంధించి వారికి తెలియని విషయాలు తెలియ జేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు కాకినాడ రామారావు, పెంకే సాంబశివరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లు, బూత్ కన్వీనర్లు, కుటుంబసాధికార సారథులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా సాగు త్రాగు నీటి విడుదల

**మొదటిపేజి తరువాయి**

ఎత్తిపోతల పథకం పంపు ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రికి పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నీటి విడుదల కార్యక్రమంలో భాగంగా మంత్రి గోదావరి మాతకు పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా సారె సమర్పించారు. అనంతరం మంత్రి తాడిపూడి ఎత్తిపోతల పథకంలోని పంపు నంబర్-1 ను ప్రారంబించి నీటిని విడుదల చేశారు. రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు కలిగించే ఈ ప్రాజెక్టు, తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా కూడా కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా తూర్పు గోదావరి,ఏలూరు జిల్లాలోని 14 మండలాల్లోని 139 గ్రామాలకు తాగునీటి సరఫరా మెరుగవుతుందని, తద్వారా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్యాకేజీ 4 కింద సబ్ లిఫ్ట్ 1 నుంచి 4 పంపులలో 1 నుంచి 3 పంపుల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. సబ్ లిఫ్ట్ 5 ద్వారా దేవరపల్లి మండలం పరిధిలో నిర్మించి, పాక్షికంగా పనులు పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు మంత్రి రామా నాయుడు తెలియ చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం సామర్థ్యంలో 2,06,600 ఎకరాలకు గాను తూర్పు గోదావరి జిల్లాలో 1,01,785 లకి గాను 97,433 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం అందుబాటులోనికి తీసుకుని వచ్చిన తర్వాత 2006 నుంచి 2024 వరకు 51.402 టి ఎమ్ సి నీటి వినియోగం చెయ్యడం జరిగిందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి, సూపరిండెంట్ ఇంజనీర్ సుగుణాకర్ రావు, ఏపీ సాగునీటి సంఘాల ప్రాజెక్టుల అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత, జల వనరుల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రకృతి రాగ సజీవామృతం - సహజ వ్యవసాయానికి దీర్ఘకాలిక పరిష్కారం





**- అందుబాటులోకి రైతులందరికి సజీవామృతం**

**- ప్రకృతిరాగ సంస్థ ద్వారా పంపిణికి ఏర్పాట్లు - కెప్టన్ మల్లిక్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఏరువాక పౌర్ణమి సందర్భంగా విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠ ఆశ్రమం తాలూకు వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన సస్యవృద్ధి బీజారోపణోత్సవ సందర్భంగా కెప్టెన్ మల్లికార్జున్‌రావును డాక్టర్ ఉమర్ అలీషా ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ప్రకృతి వ్యవసాయ రంగంలో ప్రకృతిరాగ వ్యవస్థాపకులు కెప్టెన్. మల్లిక్ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని, వృత్తి రీత్యా నేవీ అధికారిగా ఉన్న వ్యక్తి అనంతరం భూసంరక్షణ వ్యక్తిగా మారడం గొప్ప విషయంగా కొనియాడారు. ఆయన చేస్తున్న రెండు సంరక్షణ కార్యక్రమాలు ఎంతో విలువైనదని, అందరూ దానిని అనుసరించాల్సిందిగా డాక్టర్ ఉమర్ ఆలీషా పిలుపిచ్చారు. భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ప్రకృతి రాగా అనే సంస్థను ఏర్పాటు చేయడమే కాక భూ సంరక్షణకు అవసరమైన ప్రణాళిక రూపొందించడం మిత్రులు సహకారంతో వాటిని ఆచరణలోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఏరువాక కార్యక్రమ సభలో డాక్టర్ ఉమర్ ఆలీషా సమక్షంలో ప్రకృతిరాగ వ్యవస్థాపకులు కెప్టెన్ మల్లిఖార్జునరావు ద్రవజీవామృతం యొక్క సాంద్రీకృత మరియు ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న ప్రత్యామ్నాయ రూపం సజీవమృతాన్ని గుర్తించి మన ఆంధ్రప్రదేశ్ రైతు సోదరులకు పరిచయం చేయడం ద్వారా క్రిమిసంహారక వ్యవసాయ ఉత్పత్తుల నుండి నేటితర ప్రజానీకాన్ని రక్షించడానికి గొప్ప అవకాశంగా డాక్టర్ ఉమర్ ఆలీషా ప్రస్తావించారు. సన్మాన గ్రహీత కెప్టెన్ మల్లికార్జునరావు మాట్లాడుతూ భారతదేశ రైతులు సహజ వనరులతో సరళమైన, పొలంలో తయారుచేసిన గోఆధారిత సేంద్రియ ఎరువులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయాన్ని చాలా కాలంగా ఆచరిస్తున్నారన్నారు. ప్రకృతి రాగ సజీవామృతంను డా. ఉమర్ ఆలీషా అందచేసి వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ పద్ధతిలో ప్రధాన భాగాలలో ఒకటి ద్రవజీవమృతం, ఇది దేశీ ఆవు పేడ, ఆవు మూత్రం, బెల్లం మరియు శనగ పిండి లను ఉపయోగించి తయారు చేసిందని చెప్పారు. సాంప్రదాయ సేంద్రీయ ఎరువు. సాధారణంగా, ఈ శక్తివంతమైన ద్రవజీవమృత సేంద్రీయ ఎరువును తయారు చేయడానికి 7 నుండి 10 రోజులు పడుతుందని మరియు చాలా తక్కువ నిలువ కాలం అంటే తయారీ తర్వాత 7 నుండి 10 రోజులు మాత్రమే నిలువ ఉంటుందన్నారు. ద్రవజీవమృతం చేయడానికి ఆవు ఆధారిత ఉత్పత్తులు ప్రధాన పదార్థాలు కాబట్టి, ఈ ప్రక్రియలో దేశీ ఆవు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, చాలా మంది రైతులు ద్రవజీవమృతం గడువు ముగిసే ముందు తయారు చేయడంలో మరియు ఉపయోగించడంలో రైతులు సవాళ్లను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సున్నితమైన తక్కువ నిలవ సమయము ద్రవజీవమృ తం వృధాకు దారితీస్తుందని మరియు ప్రకృతి వ్యవసాయంలో దాని ఆచరణాత్మక ఉపయోగాన్ని పరిమితం చేస్తుందన్నారు. ఈ సవాలును గుర్తించి, ప్రకృతి రాగ సంస్థ ఇతర రాష్ట్రాలలో ఉన్న రైతు సోదరులు ఉపయోగిస్తున్న ద్రవజీవమృతం యొక్క సాంద్రీకృత మరియు ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న ప్రత్యామ్నాయ రూపం సజీవమృతాన్ని గుర్తించి మన ఆంధ్రప్రదేశ్ రైతు సోదరులకు అందించే ప్రయత్నంలో భాగంగా వీటిని ఇక్కడ తీసుకొచ్చామని కెప్టెన్ మల్లికార్జునరావు చెప్పారు. 1-లీటర్ మరియు 5-లీటర్ బాటిళ్లలో లభించే సజీవామృతం 3 సంవత్సరాల నిలవ కాలంతో వస్తుందని, ఇది ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు నమ్మదగిన మరియు అనుకూలమైన పరిష్కారం అన్నారు. మరిన్ని వివరాల కోసం, ప్రకృతి రాగా ప్రతినిధిని 88869 67789 నంబర్‌లో లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని కెప్టెన్ మల్లికార్జునరావు చెప్పారు. కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, ఆగ్రో టెక్ ఇండియా లిమిటెడ్ అధినేత వల్లూది మధు, అంబటి శివ ప్రసాద్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# నియోజకవర్గ పరిశీలకులను నియమించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 7 నియోజకవర్గాలకు ఏడుగురు పరిశీలకులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి నియమించారు. ఈ మీటింగ్‌లో ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక పరిశీలకులను నియమించి వారి విధివిధానాలను క్లుప్తంగా తెలియజేసారు జగ్గిరెడ్డి. మండపేట నియోజకవ ర్గానికి పరిశీలకులుగా కటకంశెట్టి ఆదిత్య, రామచంద్రపురం నియోజకవర్గానికి పరిశీలకులుగా కుడిపూడి శ్రీనివాసరావు, ముమ్మిడివరం నియోజకవర్గానికి పరిశీలకులుగా మాత మురళి, అమలాపురం నియోజకవర్గం పరిశీలకులుగా పేరి శ్రీనివాస కామేశ్వరరావు, పి.గన్నవరం నియోజకవర్గానికి పరిశీలకులుగా పెన్మత్స చిన్నభద్రరాజు, రాజోలు నియోజకవర్గానికి పరిశీలకులుగా వంటేద్దు వెంకన్న నాయుడు, కొత్తపేట నియోజకవర్గానికి పరిశీలకులుగా సిరిపురపు శ్రీనివాసరావు లను నియమించడం జరిగింది.

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**- గొంగడి వెంకటరామిరెడ్డి**

**ఏటపాక, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి సూచించారు. గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు రాకుండా చేయవలసిన పనులన్నీ క్రమం తప్పకుండా గ్రామపంచాయతీ అధికారులు నిర్వర్తించాలని, గ్రామ పంచాయతీలలో పేరుకుపోయిన చెత్తను, శుభ్రం చేయడంగాని, బ్లీచింగ్ చల్లడం గానీ, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడం లాంటి పనుల మీద గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించాలని వారికి సూచించారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగు నీరు కానీ వర్షపునీరు కానీ నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఒకవేళ అట్లా నిలువ ఉన్నట్లయితే, ఆ ప్రాంతంలో దోమల వృద్ధి ఎక్కువవుతుంది అని, ఈ వర్షాకాల సమయంలో ప్రతి ఒక్కరూ కాసి వడపోసిన నీటిని త్రాగటం వలన అనారోగ్య సమస్యలకు దూరంగా ఉంటారని ఆయన సూచించారు. ఒకవేళ వర్షానికి తడవడం వలన కానీ లేకపోతే దోమల బారిన పడటం వలన కానీ అనారోగ్య లక్షణాలు ఏమైనా కనబడితే వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని ఆయన సూచించారు.

# ప్లాస్టిక్ వాడకం సమాజానికి హానికరం - డా. అడ్డాల



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక నాగమల్లితోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఎ సభ్యులచే చేనేత వస్త్ర సంచులను విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వాడకం సమాజానికి హానికరమని, వాటి వాడకం వలన పర్యావరణంలో హానికరమైన మార్పులతోపాటు అటు ప్రజానికానికి, ఇటు పశు సంరక్షణకు మరింత ప్రమాదం జరిగే అవకాశలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్‌కు బదులుగా వస్త్ర సంచులు ఎంచుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ మంచికి తోడ్పడుతున్నట్లని, మీ ఇంటికి వస్తువులను కొనడానికి బజారుకి వెళ్లినప్పుడు మీ స్వంత సంచులను తీసుకువెళ్ళండి అని అన్నారు. ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో వస్త్ర సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం వలన కలిగే హానికరమైన నష్టాలను గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేధించేలా సమాజాన్ని చైతన్యపరచ్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డా. శ్రీవల్లి, డా. లిఖిత, డా. మాధురి, భవానీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంలోకి వచ్చాక మౌలిక సదుపాయాలతో కళకళలాడుతున్న గ్రామాలు

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** విధ్వంసమే ఆలంబనగా పనిచేసిన వైసీపీ ప్రభుత్వానికి, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని కొత్త పేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురు వారం రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తరువాత ఆయన ప్రజలతో మమేకమ య్యారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో పనులు చేపట్టామని ఆయన తెలిపారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. స్వయంగా ఎమ్మెల్యే ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన పలువురు ఎమ్మెల్యే బండారు వద్ద తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో రాష్ట్రంలో భయానకమైన వాతావరణం ఉండేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రశాంతత నెలకొందని అన్నారు. విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి వికాసం దిశగా పయనింపచేస్తు న్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి పలకరిస్తున్నప్పుడు ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# కుటమి ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు

**నరేంద్ర పట్నంలో ఇంటింట ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు విజయం రాష్ట్ర ప్రజలకు అంకితమని, వారి సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తు పాలన ఉంటుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామంలో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. అలాగే ప్రజాభిప్రాయాలు సేకరించిమై టిడిపియాప్‌లో పొందుపరిచారు. ఈ సందర్భంగాసతీష్, నవీన్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని, కరపత్రాలు పంచుతూ వివరించారు. 2014 - 2019 లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు సరిగా చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని, చేసిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళు తున్నామన్నారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో నవ్యాంధ్రలో రూ. 9.34 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చవుతున్నట్లు చెప్పారు. సూపర్ 6 హామీలలో భాగంగా తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేశామని, దీపం -2 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసాకు రూ.250 కోట్లు, 204 అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5 కే నాణ్యమైన భోజనం,అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు సతీష్ , నవీన్ వెల్లడించారు. అలాగే పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు, 77 ప్రాజెక్టుల పథకాల పునరుద్ధరణ వంటి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ,కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి దీవెనలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తోట నవీన్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బస్వా చినబాబు, పాండ్రంగి రాంబాబు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు బంద్ ప్రశాంతం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా మండలంలోని 9 పాఠశాలల యాజమాన్యాలు మూసివేసి నిరసన వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయం తమ ఆవేదనను తెలిపేందుకే తప్ప ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. తగిన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఆర్‌టిఈ ప్రవేశాలలో చేర్చుకోవాలని బలవంతం చేయడం, తగిన కారణాలు లేకుండా గుర్తింపు రద్దు చేస్తామని బెదిరించడం లాంటి చర్యలకు ఒకరోజు పాఠశాలలు మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఎన్.రామరాజు రమేష్ తదితరులు పాల్గొని ఎంఈఓ వరప్రసాద్ రావుకు వినతి పత్రం అందజేశారు.

# ఏపీఎస్ఆర్టీసీలో ప్రవేశపెట్టే విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీకే కేటాయించాలి

**- డ్యూటీలకు పంపే లింకు డ్యూటీల విధానాన్ని రద్దు చేయాలి**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం ఏపీఎస్ఆర్టీసీ ఏపిపిటిడి యునైటెడ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రావులపాలెం డిపో ఆవరణలో గేట్ మీటింగ్ జరిగింది. గేట్ మీటింగ్‌ను ఉద్దేశించి రావులపాలెం డిపో యునైటెడ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏ.ఎస్.నారాయణ మాట్లాడుతూ, పెట్టుబడిదారులకు, కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ ను రద్దు చేయాలని, లేబర్ కోడ్ ను అడ్డం పెట్టుకుని, 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ, రాత్రి షిఫ్ట్‌లో మహిళలతో పని చేయించుకోవడానికి అవకాశం కల్పించే అనుమతించేలా తీసుకు వచ్చిన రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని, పారిశ్రామిక సంబంధాల చట్టం-2025 వెనక్కు తీసుకోవాలని, రైతులు పండించే పంటలకు శాస్త్రీయ పద్ధతులు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. యునైటెడ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుజి.శ్రీనివాస్‌మాట్లాడుతూ, ఆర్టీసీలో ,1/2019 సర్క్యులర్ యధాతథంగా అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసీ కార్మికులకు పాత రెఫరల్ వైద్య విధానం అమలు చేయాలని ఆర్టీసీలోఅన్నికేటగిరీలలో ఖాళీగాఉన్న పోస్టులను రిక్రూట్మెంట్ చేయాలని, విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీకే ఇవ్వాలని, విద్యుత్తు బస్సుల ముసుగులో ఆర్టీసీని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు మానుకోవాలని, ఆర్టీసీలో పనిచేస్తున్న ఆన్ కాల్ ఔట్సోర్సింగ్, అద్దె బస్సు కార్మికులను రెగ్యులర్ చేయాలని, చట్ట విరుద్ధంగా ఉన్న సింగల్ క్రూ డ్యూటీలను రద్దు చేయాలని, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కుల మతాల పేరిట కార్మికులను విడదీసే, శ్రమ దోపిడీ చేయడానికి పాలకవర్గాలు చేస్తున్న కుట్రను అర్థం చేసుకొని కార్మిక వర్గమంతా ఏకతాటిపైకి వచ్చి జూలై 9వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని డిపో అధ్యక్షుడు కే.చిన్నారావు కార్మికులకు పిలుపునిచ్చారు. జ్యోతికుమారి, పుట్టా బాబురావు, పి హరినాథ్ రెడ్డి, పరమహంస, ఎస్వీ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**- కూటమి ప్రభుత్వానిది సుపరిపాలనతో పాటు సూపర్ పాలన**
**- ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వానిది సుపరిపాలనతో పాటు సూపర్ పాలనని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ అన్నారు.మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో గురువారం నిర్వహించిన సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం లో ఎమ్మెల్యే శిరీష భాస్కర్ పాల్గొన్నారు. స్థానిక నూకాలమ్మ గుడి వీధిలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులుతో కలిసి ఇంటింటికి వెళ్లి సీఎం చంద్రబాబు నేతృత్వంలోకూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు.అలానే సుపరిపాలన తొలి అడుగు సంబంధించి కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాల పై ప్రజలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకొని గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మాట్లాడుతూ ఇది "సుపరిపాలనతో పాటు సూపర్ కూడా అని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల పై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడప గడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని ప్రజలకు చాటి చెప్పాలన్నారు. అనంతరం పార్టీ సీనియర్ కార్యకర్త సుంకర గణపతి పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి అతన్ని ఓదార్చి మేమున్నాం అంటూ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జీసిసి డైరెక్టర్ గొర్లె సునీత, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన సావిత్రి, మోహన్, షేక్ బాబ్జి, పి సత్తిబాబు, శెట్టి మధు ,కూటమి పార్టీల శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనానికి తాత్కాలిక మరమ్మతుకు కృషి చేసిన రావు అక్షయ్



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** కుతుకుడుమిల్లి గ్రామం నిధానంఢొడ్డిలో ఉన్న అంగన్‌వాడి పాఠశాల భవనం వర్షాలకు లీక్ అవుతుందని ఆ గ్రామస్తులు జీజస్ హాస్పిటల్ డైరెక్టర్, జనసేన నాయకులు రావు అక్షయ్ దృష్టికి తీసుకువెళగా ఆయన క్షణాల్లో స్పందించి, తాత్కాలిక ఏర్పాటుకు అవసరమైన సామగ్రిని గురువారం ఆ గ్రామస్తులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన నాయకులు కాకి బాబి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన జ్యోతుల నవీన్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** యర్రవరం వద్ద జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని ఐసర్ వ్యాన్ ఢీ కొట్టింది. మేకలు అడ్డుగా రావడంతో సడన్‌గా ఆపిన లారీని ఐషర్ కోళ్ల వ్యాన్ ఢీ కొట్టింది. అటుగా వెళుతున్న తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంటు అధ్యక్షు డు జ్యోతుల నవీన్ ఢీ కొట్టిన వ్యాన్‌లో చిక్కుకున్న డ్రైవర్‌ను జెసిపి సహాయంతో సహాయక చర్యలు చేపట్టి బయటకు తీయిం చారు. హైవే అంబులెన్స్ తక్షణమే రప్పించి గాయాల పాలైన డ్రైవర్‌ను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు.

# జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం






**– పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి నీటి విడుదల**
**– మంత్రి నిమ్మల రామానాయుడు**

**సీతానగరం, మేజర్‌న్యూస్ :** జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని గత ప్రభుత్వం పెట్టిన రూ.18 వేల కోట్ల బకాయిలను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించడమే నిదర్శనమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకం నుంచి ఆయన నీటిని విడుదల చేశారు. పవిత్ర గోదావరి నదికి పూజలు నిర్వహించి మోటారు స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పురుషోత్త పట్నం ఎత్తిపోతల నుంచి పుష్కర కాలువ ద్వారా లక్ష నలభై వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. పుష్కర కాలువ ఆయకట్టు తుని వరకు ఉందని తెలిపారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం స్థాపిత సామర్థ్యం 3,500 క్యూసెక్కులు కాగా పుష్కర కాలువ సామర్థ్యం మేరకు 1400 క్యూసెక్కులను విడుదల చేయనున్నారు. భవిష్యత్తులో పూర్తి స్థాయిలో నీటి విడుదల చేసే క్రమంలో రాష్ట్రంలో అన్ని జలనరుల ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణా విషయంలో నిర్లక్ష్యం వైఖరి వలన రైతులు 4 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం చెయ్యలేదని పేర్కొన్నారు.

ప్రాజెక్టు నిర్వహణకు, ఎత్తిపోతల పథకాల వార్షిక నిర్వహణకు తాము ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బత్తుల బల రామకృష్ణ, జలవనరుల శాఖ తుని సర్కిల్ ఎస్ఈ బి.ఏసుబాబు, ఎస్ఈ (హెడ్ వర్క్స్) రెడ్డి రామచంద్రరావు, ఈఈ పి.వి.ఎస్.ఎస్.రంగారావు, డిఈ సిహెచ్. కోటేశ్వరరావు, ఏఈఈ లు వినోద్, సుమంత్ పాల్గొన్నారు.

# తలంపులమ్మ అమ్మవారికి సారె చీర సమర్పించిన తుని ఎమ్మెల్యే యనమల దివ్య



**తుని,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా తుని మండలం లోవ దేవస్థానం ఆషాఢమాసం సందర్భ ంగా లోవగ్రామంలో వేంచేసియున్న శ్రీ తలంపుల మ్మ అమ్మవారికి ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసన సభ్యురాలు యనమల దివ్య శ్రీ తలంపు లమ్మ అమ్మవారికి సారె, చీర సమర్పించుటకు విచ్చేసిన సందర్భంగా వీరితో పాటుగా పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి సారె–చీర కార్యక్రమములో పాల్గొ న్నారు. ఆలయ నూతన రాజగోపురం వద్దనుండి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శాసన సభ్యు రాలు ఆలయ వేదపండితులు అర్చకులు వేదోచ్ఛరణ, మంగళ వాద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. యనమల దివ్య శ్రీ అమ్మవారికి సారె–చీర సమర్పించి మూలవిరాట్ వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. అనంతరం భక్తులందరితో నిర్వహించిన విశేష సామూహిక కుంకుమార్చన కార్యక్రమములో పాల్గొన్నారు. పూజలు అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి వారు శ్రీ అమ్మవారి శేష వస్త్రములతో సత్కరించగా ఆలయ వేదపండితులు అర్చకులు వేదాశీర్వచనం గావించగా శ్రీ అమ్మవారి ప్రసాదములను అందజేశారు. పూజా అనంతరం భక్తులు అందరికి శ్రీ అమ్మవారి తీర్థ ప్రసాదములు అందచేసినారు.

ఈ కార్యక్రమం తదుపరి ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసన సభ్యురాలు యనమల దివ్య మాట్లాడుతూ మన తలంపులమ్మ అమ్మ వారికి ప్రీతికరమైన ఆషాఢ మాసోత్సవంలో భక్తులందరితో ఈ సారె–చీరకార్యక్రమము నందు పాల్గొన్నడము చాలా సంతోషముగా ఉందని తెలిపారు. ఈ ఆలయ కార్యనిర్వ హణాధికారి వారు భక్తులందరితో నిర్వహిం చుచున్న వివిధ నూతన ఆధ్యాత్మిక పూజా కార్య క్రమములతో భక్తులలో శ్రీ అమ్మవారిపై ఉన్న భక్తి శ్రద్దలు పెంచుటకు కృషి చేయుచున్నందులకు అభినందించినారు. శ్రీ తలంపులమ్మ అమ్మవారికి ప్రతి ఆషాఢమాసంలో ఈ సారె–చీర మరియు వివిధ పూజా కార్యక్రమాలను కొనసాగించవలసినదిగా కోరినారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, సుర్ల లోవరాజు, కుసుమంచి శోభారాణి, తమరాన వరలక్ష్మి, దూలం. మాణిక్యం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న బడి భోజన పథకం అమలు తీరుపై అలసత్వం వద్దు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు తీరుపై అలసత్వం వద్దని ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మీరెడ్డి, జక్కంపూడి కృష్ణకిరణ్ విద్యాశాఖ అధికారులను ఆదేశిం చారు. గురువారం కే.గంగవరం రామచంద్రపురం మండపేట రావులపాలెం పరిధిలో మూడు పాఠశాలలు, మూడు అంగన్వాడీ కేంద్రాలు, రెండు రేషన్ దుకాణాలు, ఒక బఫర్ గోదాం, ఒక ఎం.ఎల్.ఎస్. పాయింట్లు నిర్వహణ తీరుపై తనిఖీ నిర్వహించారు. మొదటిగా కోటిపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ చేయగా అందులో లోటుపాట్లు గుర్తించి నిర్వహణ లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. అదేవిధంగా సూపర్వైజర్ నుంచి పర్యవేక్షణ లేకపోవడం గుర్తించి పర్యవేక్షణ మెరుగు పరచాలని హెచ్చరించా రు. అంగన్వాడి టీచర్‌కు, సూపర్వైజర్‌కు షోకాస్ నోటీస్ విడుదల చేసి వివరణకు ఆదేశించారు. అనంతరం కే.గంగవరం, సుందరంపల్లి గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లు, పామర్రు జడ్పీ హైస్కూల్ ఎంపీపీ స్కూల్, సుందరపల్లి జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న బడి భోజన పథకంపై విద్యార్థులతో ముచ్చటించి పోషకాహార భోజనం రుచికరంగా తాజాగా వడ్డిస్తున్నది లేనిది ఆరా తీశారు. విద్యార్థులతో పాటు వారు భోజనాన్ని ఆరగించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం మండపేట సివిల్సు పైల్స్ జిల్లా లెవెల్ స్టాక్ పాయింట్స్ సందర్శించి రికార్డులు తనిఖీ నిర్వహించారు. మండపేట బఫర్ గోడౌన్ మరియు రావులపాలెం మండల గోడౌన్ తనిఖీ చేసారు. పిడిఎస్ బియ్యం స్కూల్ బియ్యం తూకం సరిగా వున్నది లేనిదీ తనిఖీ నిర్వహించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, డిఎంసి ఎస్‌పీ శ్రీనివాస్, తూనికలు కొలతలు ఫుడ్ సెక్యూరిటీ అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# పేకాట, కోడి పందేలు లాంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**– జగ్గంపేట ఎస్సై వి.రఘునాథ్ రావు**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్:** మండల ంలో ఎక్కడైనా పేకాట, కోడి పందేలు లాంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు జగ్గంపేట ఎస్సైవి . రఘునాథరావు ఓ ప్రకటనలో తెలిపారు. జూదం అనే ఒక వ్యసనం ప్రజల యొక్క జీవితలను నాశనం చేస్తుంది అని, జూదాలు చాలా ప్రమాదకరమని, జూదల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయాని,అలాంటి జూదలకు యువత దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. కొంతమంది కష్టపడకుండా డబ్బులు సంపాదించడానికి పేకాట, కోడి పందేలు లాంటి జూదలకు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. మండలంలొ ఎక్కడైనా,ఏ గ్రామంలొ అయిన పేకాట, కోడి పందెలు లాంటి జూదలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించగలరని, ఆలా సమాచారం ఇచ్చిన వారి పేర్లు గొప్యంగా ఉంచబడునని ఆయన తెలిపారు.ఎవ్వరైనా అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్న వారిని ఎట్టి పరిస్థితి లొ ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు. మండలంలొ గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.ఈ మధ్య కాలంలో కొంతమంది సామజిక మధ్యమాలలో అనవసరమైన పోస్టులు పెడుతున్నారు అని, మీకు కచ్చితమైన సమాచారం తెలిస్తే ధైర్యంగా పోలీస్ స్టేషన్లో తెలుపవచ్చని, అంతేగాని సామాజిక మాధ్యమలొ పిచ్చి పిచ్చి పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు.

# సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురండి



**గండేపల్లి, మేజర్ న్యూస్ :**తాళ్లూరు గ్రామంలో గురువారం గండేపల్లి మండలం క్లస్టర్ ఇంచార్జి జాస్తి వసంత్ ఆధ్వర్యంలో సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోతుల మోహన్ రావు పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వైసీపీ చూసి ఓర్వ లేకపోతుం దన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళా చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై చిన్నబాబు




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ హై స్కూల్ నందు జడ్డంగి ఎస్సై చిన్న బాబు గురువారం మహిళా చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తల్లిదండ్రులకు గాని, దగ్గర్లో ఉన్న పోలీసులకు గాని తెలపాలన్నారు. అలానే ఆన్లైన్ గేమ్స్ ఆడి మోసాలకు గురు కావద్దని ఎస్ ఎస్ చిన్న బాబు తెలపారు. ఆన్లైన్ మోసాల గురించి ఇంటి చుట్టుపక్కల వారికి తల్లిదండ్రులకు పిల్లలు తెలియపరచాలి అన్నారు. మహిళల రక్షణ కొరకు ఎన్ని రకాల చట్టాలు ఉన్నాయో వివరించారు. హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# హిమాలయ ఆప్టికల్ స్టోర్ ప్రారంభం




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** ప్రముఖ ఆప్టికల్ స్టోర్‌గా పేరు తెచ్చుకున్న సంస్థ హిమాలయ ఆప్టికల్ స్టోర్ రాజమండ్రి నగరంలో తమ నూతన స్టోర్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప విశిష్టత కలిగిన హిమాలయ ఆప్టికల్స్ రాజమండ్రిలో ప్రారంభించటం చాల సంతోషంగా ఉంది అన్నారు. రాజమండ్రి వాసులకు ఆప్టికల్ సేవలు అందించడంలో ఈ స్టోర్ ఉపయోగపడుతుందన్నారు .హిమాలయా ఆప్టికల్ రీజినల్ హెడ్ మయాంక్ బంగూర్ మాట్లాడుతూ ఈ సరికొత్త హిమాలయ ఆప్టికల్ స్టోర్ అన్ని ఆధునిక సాంకేతిక హంగులను కలిగి, వివిధ శ్రేణుల కళ్ళజోళ్ళు ప్రదర్శిస్తుందన్నారు. నాణ్యత కలిగి సమకాలికతను ప్రతిబింబించు సోగసైన డిజైన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. కళ్ళజోళ్ళ రంగంలో 85 ఏళ్ల అనుభవం కలిగిన హిమాలయ ఆప్టికల్ విలాసవంతమైన అత్యాధునిక కళ్ళద్దాలను అందించుటలో ఒక గొప్ప మైలురాయిని చేరుకుందన్నారు. రాజమండ్రిలో ప్రారంభించిన ఈస్టోర్‌తో ఆంధ్రప్రదేశ్‌లో హిమాలయ ఆప్టికల్ వారి 10వ స్టోర్ అని చెప్పారు. హిమాలయ ఆప్టికల్ స్టోర్ నందలి అత్యంత అనుభవశాలురైన శిక్షణపొందిన ఆప్టోమెట్రిస్టులు బృందం నిర్వహించు 360 డిగ్రీల కంటి పరీక్షలు ఖచ్చితత్వాన్ని నిర్ధారిస్తాయన్నారు. కంటి చూపును మరియు కంటి లోపలి అమరికలు కొలుచుటకు అవసరమైన సాంకేతిక సాధనాల వ్యవస్థ "విసియోఫీస్ " స్టోర్ నందు అందుబాటులో కలదు అని చెప్పారు. దీనిద్వారా కంటికి సంబంధించిన దృష్టి లోపాలు గుర్తించి సవరించవచ్చును మరియు అందుకు అనువైన సౌకర్యవంతమైన కళ్ళ జోడు, కాంటాక్ట్ లెన్స్ అందించుటకు వీలవుతుందని అన్నారు. హిమాలయ ఆప్టికల్ స్టోర్ నందు రే-బాన్, వోగ్, టామీ హిల్‌ఫిగర్, మోంట్ బ్లాంక్, బుర్‌బెర్రీ, ఎంపోరియో అర్మానీ, ఫిలా మరియు పోలీస్ వంటి ప్రతిష్టాత్మక ప్రపంచ శ్రేణి బ్రాండ్‌ల నుండి హైఎండ్ ఫ్రేమ్‌లు మరియు సన్ గ్లాసెస్ మీకోసం ఈస్టోర్ నందు అందుబాటులో ఉంటాయన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

– సిఐ విజయ్ శంకర్



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్‌పి జి.బిందుమాధవ్, పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజుల సూచనల మేరకు పెద్దాపురం సిఐ విజయ్‌శంకర్ గురువారం పెద్దాపురం పట్టణంలో గల స్థానిక శ్రీ రాజరాజేశ్వరి ఐటిఐ కాలేజ్ నందు కాలేజి ప్రిన్సిపాల్ పి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు సత్ప్రవర్తనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్‌శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తద్వారా గురువులకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. అలాగే చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీఓ సమావేశం

– పాల్గొన్న ఆర్డీఓ



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో గురువారం పెద్దాపురం నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీరమణి తెలుపుతూ నియోజకవర్గంలో ముఖ్యంగా రెండు పోలింగ్‌స్టేషన్ల పేర్లు, ఏడు పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించిన ప్రదేశాలలో మార్పులు చేయవలసి ఉందని, అలాగే 41 పోలింగ్‌స్టేషన్లు నూతనంగా ఏర్పాటు చేయడానికి సహాయక ఓటర్ నమోదు అధికారులు ప్రతిపాదన చేయడం జరిగిందని, ఈ ప్రతిపాదనలు పరిశీలించి, జిల్లా ఎన్నికల అధికారికి పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్ ప్రతిపాదనలు అందజేయడం జరుగుతుందని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి మరియు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కొంతమంది ఓటర్లు సమీప పోలింగ్ స్టేషన్‌లకు మార్పు చేయలన్న ప్రతిపాదనలు చర్చకు రావడం జరిగిందని, కొత్తగాఏర్పడుతున్న కాలనీలు, జనాభా పెరుగుతున్న ప్రాంతాలలో కొత్త పోలింగ్‌స్టేషన్‌ల ఏర్పాటుకు సంబంధించి సిఫారసులు చేయడం జరిగిందని ఆర్వో తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, సిపిఎం నాయకులు క్రాంతికుమార్, నీలపాల సూరిబాబు, కేదారి నాగు, పలు పార్టీల రాజకీయ ప్రతినిధులు, ఏఈఆర్వో సిహెచ్.వెంకట లక్ష్మి, సామర్లకోట కమీషనర్ శ్రీవిద్య, టిపిఓ ఫణికుమార్, పద్మజారెడ్డి, సహాయ ఓటర్ నమోదు అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య కిట్లను సద్వినియోగం చేసుకోండి



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందించే మిషన్ వాత్సల్య కిట్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. గురువారం ఏలేశ్వరం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ చట్టాలపై "మిషన్ వాత్సల్య" పేరిట నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సత్య ప్రభ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన ఉయ్యాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని, బాలల బంగారు భవిష్యత్తు కోసం సమాజంలో ప్రతిపౌరుడు బాధ్యతగా వారి కర్తవ్యాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎన్ని చట్టాలున్నా, ఎన్ని న్యాయస్థానాలు ఉన్నా మనిషిలో పరివర్తన ద్వారానే సమాజంలో చైతన్యం తీసుకురా గలమని ఎమ్మెల్యే అన్నారు.

బాలల వికాసం కోసం,అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలుఅమలు చేస్తున్నాయని,వాటిని సక్రమంగా వినియోగించుకోవడంద్వారావారి వికాసానికి తోడ్పాటు అందించవలసిన ఆవశ్యకత అధికారుల పైన , సమాజంలో ప్రతి ఒక్కరి పైన ఉందని ఎమ్మెల్యే అన్నారు. బాల్య వివాహాలు, బాలల అమ్మకం, బాలల శ్రమదోపిడి, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై లోతైన అధ్యయనం ద్వారానే వ్యవస్థలో మార్పులు తీసుకు రాగలమని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు జ్యోతుల వీరస్వామి, ముది నారాయణస్వామి, బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, ఎస్జీవి సుబ్బరాజు, కత్తిపూడి బాబీ వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

– అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాలలో భాగంగా గురువారం జిల్లా నుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి వేలాది సంఖ్యలో అమ్మవారి దర్శనానికి భక్తులు పొటెత్తారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, దేవదాయ శాఖ ఉన్నతాధికారులు సూచనల మేరకు అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా క్యూలైన్‌లలో రద్దీ లేకుండా చేయడంతో పాటు, క్యూలైన్‌లలో భక్తులకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు. అలాగే దేవస్థానం, దేవస్థాన పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకుని ఎప్పటికప్పుడు చెత్తను క్లీన్ చేయడం జరిగింది. అలాగే దర్శనానికి వచ్చే భక్తులకు స్థానిక వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, అమ్మవారి చిత్రపటం, తీర్ద ప్రసాదాలు అందజేశారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకట రమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ పాల్గొన్నారు.

## శ్రీ వారాహి దేవి గుప్త నవరాత్రులు

– పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ విడదాసరి రాజా వారాహి దేవి గుప్త నవరాత్రుల దీక్ష చేపట్టారు. దీనిలో భాగంగా గురువారం వారాహి దేవి అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీశ్రీ విశ్వవసు నామ సంవత్సర ఆషాఢ మాసం శుద్ద పాఢ్యమి నుండి అనగా ది.26-6-2025 నుండి 5-7-2025 వరకు శుద్ద ఏకాదశి శనివారం వరకు శ్రీ వారాహి దేవి గుప్త నవరాత్రులు10 రోజుల కార్యక్రమాలు శ్రీ వారాహిదేవి శక్తిపీఠం ట్రస్ట్ నాగంపేట నందు గురువు నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఈ నవరాత్రులు జరగడం విశేషం. ఈ పూజా కార్యక్రమంలో వారాహి దేవి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్య పనులు పరిశీలించిన డిపిఓ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో దివిలి, చదలాడ, జి.రాగంపేట గ్రామాలలో కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి వి.రవి కుమార్ గురువారం పర్యటించి, పారిశుద్య కార్మికులు ఇంటింటా తడిచెత్త, పొడిచెత్త సేకరించుచున్న విధానాన్ని ఆయన పరిశీలించి, గ్రామాలలో చెత్త తరలింపు వాహనంలో పనితీరు సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. దీనిలో భాగంగా పంచాయతీ సెక్రటరీలు పారిశుద్య కార్యకలాపాలు నిర్వహించు తీరును డిపిఓకు వివరించారు.

ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్య నారాయణమూర్తి, సూర్యనారాయణరెడ్డి, ఈశ్వరరావు, పారిశుద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దీనిలో భాగంగా ఎంపిడిఓ డి.శ్రీలలిత సూచనల మేరకు ఎంపిడిఓ కార్యాలయ ఏఓ సత్యనారాయణమూర్తి, మండలం లోని పలు గ్రామాలలో పారిశుద్య పనితీరును పరిశీలించి, సెక్రటరీలకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# మట్టి అక్రమ రవాణా -పట్టించుకోని అధికారులు

**– మాజీ ఎమ్మెల్యే సత్తి**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో గత కొద్దిరోజులుగా నిబంధనకు విరుద్ధంగా అక్రమ మట్టి రవాణా దందా కొనసాగుతుందని, ఈ దందా వెనుక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హస్తం ఉందని, అక్రమ మట్టి రవాణా దందా విషయమై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నల్లమిల్లి గ్రామంలోని జగన్నాథ సాగరం చెరువులో ఇటీవల జరిగిన భారీ మట్టి అక్రమ రవాణా తెలుగులోకి వచ్చిందని, 190 లారీలకి పర్మిషన్ ఉంటే, సుమారు 3000 కంటే ఎక్కువ లారీల ద్వారా మట్టిని అక్రమంగా తరలించారని, ప్రభుత్వ జీవో 203 ప్రకారం చెరువుల పూడిక స్థానిక అవసరాలకే ఉపయోగించాలి, ఒక మీటర్ లోతుకు మించి తవ్వకూడదు అన్న నిబంధనలను పూర్తిగా అతిక్రమించి, వేరే గ్రామాలకు, వేరే మండలాలకు మట్టిని అమ్ముకుని కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని అన్నారు. ఇందు నిమిత్తం అధికారులకు ఫిర్యాదు చేస్తే తప్పుడు ఉత్తర్వులు జారీ చేసి, అక్రమ మట్టి దందాలో అధికారులు కూడా భాగస్వాములు అయ్యారని అన్నారు. ఈ వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మౌనంపై పలు అనుమానాలు, ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. ఈ మొత్తం అక్రమ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, మైనింగ్, విజిలెన్స్, రెవెన్యూ శాఖలు కనీస విచారణ చేయకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రజా ధనాన్ని రక్షించాలని, లేదంటే న్యాయ పోరాటం చేస్తానని, ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

# ఏజెన్సీ ముఖద్వారరోడ్డు నిర్మించాలంటూ ఎమ్మెల్యేకు గిరిజన సంఘం వినతీ

**–1జె.అన్నవరం, రమణయ్య పేట, ఏలేశ్వరం రహదారి ప్రయాణం నరక యాతన**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ముఖద్వారం ఏలేశ్వరం కు వెళ్లేజె అన్నవరం,గొంటివానిపాలెం, రమణయ్య పేట రహదారి నిర్మించాలంటూ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబులు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిని కోరారు. గురువారం రాజవొమ్మంగి వచ్చిన ఎమ్మెల్యే శిరీష దేవిని గిరిజన సంఘం నేతలు కలిసి రహదారి అధ్వాన స్థితి నేపథ్యం వివరించారు. కాంట్రాక్టర్ డబ్బులిస్తే ప్రధాన్ నిర్మాణం చేపడతామని చెబుతున్నారన్నారు. ఈ రహదారిపై వాహనదారులు, ప్రయాణికులు ప్రయాణం చేయడానికి నరకం చూస్తున్నారని, ముఖ్యంగా గర్భిణీలు స్కానింగ్ లకు ఏలేశ్వరం వెళ్ళవలసిన పరిస్థితి ఉందన్నారు. తొమ్మిదవ నెలలో కూడా వైద్యులు సూచన మేరకు గర్భిణీలు తప్పనిసరి పరిస్థితుల్లో ఈ రహదారి గుండా ప్రయాణించి స్కానింగ్ తీయించాల్సి వస్తుందని, అత్యవసర కేసులు రిఫర్ చేస్తే ఈ రహదారిలోనే సగం సమయం వృధా అయిపోతుంది అని ఈ నేపథ్యంలో ఏజెన్సీ ఎమ్మెల్యేగా దృష్టి సారించి రహదారి నిర్మాణాన్ని కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి మాట్లాడుతూ. ఐటీడీఏ నిధులతో ఐటీడీఏ పరిధిలో ఉన్న రహదారి సిసి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని ఇప్పటికే ఐటీడీఏ పీవోతో మాట్లాడటం జరిగిందన్నారు. రహదారి నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలో జూలై 4 వ తేదీ శుక్రవారం ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 33 కె వి ఎస్సిఆర్ ఫీడర్ పై చెట్ల కొమ్మల తొలగించు నిమిత్తం అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడింపాడు, పిట్టలవేమవరం, ముక్కామల, కొత్తపల్లి, నల్లాకులవారిపాలెం మరియు ఖండవల్లి గ్రామములకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. వ్యవసాయ విద్యుత్ ఉదయం 5:00 గంటల నుండి 7:00 గంటలవరకు మరియు 12:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఇవ్వబడును. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎన్.నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ వారు కోరారు.

# నేడే జెఎన్టీయుకె 11వ స్నాతకోత్సవ వేడుకలు

**– పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించిన విసి ప్రసాద్**




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్టియుకె కాకినాడ విశ్వవిద్యాలయ 11వ స్నాతకోత్సవ వేడుకలను ఈనెల 4వ తేదీ శుక్రవారం సాయంత్రం 3గంటల నుండి అలుమ్ని ఆడిటోరియం నందు నిర్వహించనున్నారు. స్నాతకోత్సవం సందర్భంగా 2023–2024 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేస్తారు. దీనికి సంబంధించి ది.03.07.2025 గురువారం సాయంత్రం 3గంటలకు విసి కాన్ఫరెన్స్ హాలు నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ & పిఆర్ఓ ప్రొ.వి.రవీంద్రనాధ్ అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్కె.ప్రసాద్ 11వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానం చేయనున్న డిగ్రీల వివరాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేశారు. బీటెక్, బీ–ఫార్మశీ, ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ, ఎం.ఫార్మశీ, బిబిఏ, ఫార్మా–డి మరియు బీ–ఆర్క్ విద్యార్థులకు సంబంధిత డిగ్రీలను ప్రధానం చేస్తారన్నారు. ఈ స్నాతకోత్సవంలో 99మంది రీసెర్చ్ స్కాలర్స్ పిహెచ్‌డి డిగ్రీలు అందుకోనున్నారు. అలాగే ఛాన్సలర్ మరియు ఇతర అతిథుల సమక్షంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డులు, బంగారు పతకాలు కూడా అందజేస్తారన్నారు. ఈ స్నాతకోత్సవానికి కులపతి మరియు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారని, అమెరికాలోని బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) ముఖ్యఅతిథిగా విచ్చేస్తుండగా ఆయనకు గౌరవ డాక్టరేట్ (హానరిస్ కాసా)ను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

ఈ నెల 4వ తేదీ శుక్రవారం జరిగే స్నాతకోత్సవ వేడుకలకు పాలక మండలి సభ్యులు, మాజీ ఉపకులపతులు, అతిథులు, విద్యావేత్తలు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు, ఉన్నత విద్యాశాఖాధికారులు, జిల్లా అధికారులు, విద్యావేత్తలు, జెఎన్టియుకె టీచింగ్ &నాన్ టీచింగ్ స్టాఫ్, పిహెచ్‌డి అవార్డు గ్రహీతలు, గోల్డ్ మెడలిస్టులు, పూర్వ విద్యార్థులు, ప్రింట్& ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తల్లిదండ్రులకు ఆహ్వానం పలుకు తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె .వి. రమణ ,ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు,డైరెక్టర్లుప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, ప్రొ.జి.పద్మజారాణి, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలోకి చేరికలు

**– జిల్లా బిజెపి కార్యదర్శి శాంతకుమారి**



**కూనవరం,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహిళలు ,యువకులు బీజేపీలో చేరుతున్నారని,బిజెపిఅల్లూరి జిల్లా అధ్యక్షురాలు మటం శాంతకుమారి అన్నారు. గురువారం కూనవరం మండల కేంద్రంలోని భాస్కర్ టాకీస్‌లో నియోజకవర్గ కో కన్వీనర్ కారం దారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు మటం శాంతకుమారి,జిల్లా ఇంచార్జి గంగయ్య పాల్గొని ప్రసంగించారు. నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా నాలుగవ స్థానంలో నిలబెట్టిన ఘనత మోదీకి దక్కుతుందని అన్నారు. అన్ని రంగాల్లో దేశం ప్రధమ స్థానంలో నిలుస్తుందని అన్నారు. ఎటపాక మండలం గొమ్ముకొత్తగూడెం ,చలంపాలెం, కొత్తూరు నారాయణపురం అయ్యవారిపేట, రాఘవాపురం, నల్లకుంట, కుసుమనపల్లి గ్రామలనుండి మోదుగు పెరమయ్య, శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుంజం వీర వెంకట సత్యనారాయణమ్మతో పాటు ఆమె సారధ్యంలో 424 మంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు, జిల్లా నాయకులు పాయం వెంకయ్య,బొల్లా ప్రసాద్,చింతా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద కార్మికుల వేతనాలు తక్షణమే పెంచాలి

**– కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలి**
**– ప్రజా ప్రతినిధులకు వినతులు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా జులై 3 నుండి 15వ తేదీ వరకు దఫాదఫాల ఆందోళన పిలుపులో భాగంగా కాకినాడలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)కి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)కి, నానాజీ అందుబాటులో లేని కారణంగా వారి పిఏ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచాలని, కాకినాడ స్పెషల్ సానిటేషన్ పాశుధ్య కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డిఏ లు తక్షణమే మంజూరు చేయాలని, గ్రాట్యుటి సత్వరమే విడుదల చేయాలని ప్రసాద్ అన్నారు. జులై మూడో తేదీ నుండి 15వ తేదీ వరకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికై దఫా దఫాలుగా ఆందోళనలు నిర్వహిస్తామని మూడవ తేదీన ప్రజా ప్రతినిధులకు వినతి పత్రం అందజేయాలని పిలుపులో భాగంగా కాకినాడలో ప్రజాప్రతినిధులకు సమస్యలతో కూడిన వినతి అందజేశామని ఆయన అన్నారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు, కాకినాడ స్పెషల్ శానిటేషన్, టాయిలెట్ కార్మికులకు, ఇంజనీరింగ్, పార్క్ కూలీలకు, ఆఫీస్ సిబ్బందిలకు, టౌన్ ప్లానింగ్ సిబ్బందిలకు కేటగిరి వారిగా 21 వేల నుండి 24,500 జీతం పెంచాలని, జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచి మంజూరు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న డిఏలు తక్షణమే విడుదల చేయాలని, మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులందరికీ ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ అయిన మరియు మృతి చెందినవారి స్థానంలో వారి కుటుంబులకే ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి పనులు అప్పగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, శ్రీనివాస్, కటారి సత్యనారాయణ, లక్ష్మణ్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతికి దారి పి4

– జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రగతికి దారి పి4 అని, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా దిద్దాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్.. వివిధ జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి4, పాజిటివ్ ప్రజా సంతృప్తి స్థాయిలు, వార్షిక సూక్ష్మ రుణ ప్రణాళికల ద్వారా జీవనోపాదులు మెరుగు దల, పీఎం సూర్యఘర్ రుతుపవనాల మూలం గా సంభవించే వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధత చర్యలు అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పథక రూపకల్పన చేసి తద్వా రా 10 శాతం ఉన్నతమైన ఆదర్శమైన మార్గ దర్శకుల కుటుంబాల నుంచి సమా జంలో దిగువన ఉన్న 20 శాతం నుండి బంగారు కుటుంబాలకు దత్తత ఇచ్చి పి4 పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రైవేట్ పీపుల్స్ ప్రభుత్వ భాగ స్వామ్యం ద్వారా ధనిక, పేదలు. వర్గాల మధ్య తారతమ్యం తగ్గించేందు కు కృషి చేయాలన్నారు. ధనికులు పేద కుటుంబాలను దత్తత తీసుకొని జీవనశైలిని మార్చి ఆర్థిక పరిపుష్టికి పాటుపడాలన్నారు. పి4 పేదరిక నిర్మూలన విధివిధానాలపై ముందుకు వెళుతున్నామన్నారు. 2029 సంవత్సరం వాటికి పేదరికం పూర్తిగా నిర్మూ లించటమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల్ని అస్తిగా భావించి వారికి మెరుగైన భవిష్యత్తు కోసం పాటుపడాలని సూచించారు. మూడు దశల్లో పేద కుటుంబాలకు అండగా నిలిచి పేదరికం లేని సమాజం కోసం కృషి చేయాలన్నారు. పేదలు అంచెలంచెలుగా ఎదిగిన తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. ప్రభుత్వ, ప్రజలు దాతలు భాగస్వామ్యంతో చేపట్టిన పి4 పథకం పట్ల నియోజకవర్గ జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసే విజన్ యూనిట్ కార్యకలాపాలపై ప్రజాప్రతినిధులతో ముందుగా సమావేశాలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఇద్దరు, జిల్లా స్థాయిలో ఐదుగురును స్వర్ణాంధ్ర ఫౌండేషన్ నిర్వహణ కొరకు నియమించాలని సూచించారు. జీఎస్‌డబ్ల్యుఎస్ సిబ్బందిని నియోజకవర్గ జిల్లా విజన్ కార్యాచరణ యూనిట్ కార్యాలయాలలో నియమించాలన్నారు. అన్నా క్యాంటీన్లలో లబ్ధిదారులు సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నిర్వహణ తీరులో పురోగతి సాధించి మెరుగైన ఫలితాలు రాబట్టాలన్నారు. పురపాలక గ్రామాలలో పారిశుధ్య సేవలను ఆశించిన స్థాయిలో మెరుగుపరచాలన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా పారిశుధ్యం మెరుగుదలతో పాటుగా మహిళలపై లైంగిక వేధింపులు తగ్గించేలా విస్తృత అగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వార్షిక రుణ ప్రణాళిక సూక్ష్మ రుణ ప్రణాళికల ద్వారా స్వయం సహాయ సంఘాలు, మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా వివిధ పథకాల ద్వారా రాయితీలతో ప్రోత్సహించి జీవనోపాదులు పెంపుదలకు కృషిచేస్తూ మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తూ ఆదాయ వనరులు ఒనగూరే విధంగా పక్కాగా చర్యలు చేపట్టాలన్నారు. కోస్తా తీరం వెంబడి సము ద్రపు నాచు, ఆక్వా పరిశ్రమల ఏర్పాటుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ ఆహార ఉత్పత్తుల పరిశ్ర మలను రాయితీలతో నెలకొల్పే దిశగా పరిశ్రమలు జిల్లా లీడ్ బ్యాంకు అధికారులు సమన్వయంతో పాటుపడాలన్నారు. అదేవిధంగా మహిళా పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించి ఈ కామర్స్ వంటి విధానాలు ద్వారా పారిశ్రామి కవేత్తలుగా తీర్చిదిద్దాలన్నారు. రుతుపవనాలు సమీపించినందున గోదావరి తీరం వెంబడి ఉన్న 20 మండలాలలో వివిధ శాఖలవారీగా వరదలు ఎదుర్కొనేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలుతో సన్నద్ధం కావాలని ఆదేశించారు. ప్రామాణిక ప్రోటోకాల్ ప్రకారం వైద్యశాఖ ఔషధాలను, పౌరసరఫరాల శాఖ నిత్యావసరాల నిల్వలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. తక్షణ సహాయ చర్యలు, ప్రాణ, ఆస్తి నష్టాలను పూర్తిగా నివారించేందుకు స్థానికంగా ఒక రాష్ట్ర విపత్తుల స్పందన దళం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, డిఆర్ఓ రాజకుమారి, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాసం... అష్ట దేవతల దర్శనం

– రావులపాలెం ఆర్టీసీ వినూత్న ప్రయోగం
– రేపు ఏడు బస్సుల్లో పయనం



**రావులపాలెం,మేజర్ న్యూస్ :** దైవ కార్యక్రమాలకు ప్రత్యేక రావులపాలెం బస్సులు ఏర్పాటు చేయడంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం ఆర్టీసీ డిపో ఎప్పుడూ ముందుంటుంది. చివరికి ఆషాఢ మాసంలో కూడా భక్తులకు ప్రత్యేక దర్శన యాత్రను ఏర్పాటు చేసింది. ఒకేరోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అష్ట దేవతలను దర్శనం చేసుకునే భాగ్యం ఈ డిపో అధికారులు కల్పించారు. ఆషాఢ మాసం అంటే అమ్మవార్లకు ప్రసిద్ధి. అమ్మ వార్ల ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతుంటాయి. అందుకనే ఈ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టారు. భక్తుల నుంచి విశేష ఆదరణ వచ్చింది.

శుక్రవారం నుంచి ఈ యాత్రలు ప్రారంభమవుతున్నాయి. మొదటి శుక్రవారం ఏకంగా ఏడు బస్సులు బయలుదేరుతున్నాయి. ఇందుకు సంబంధించి టికెట్ బుకింగ్ పూర్తయ్యాయి.

**యాత్ర ఇలా ప్రారంభం అవుతుంది..**

రావులపాలెం డిపో నుంచి బయలుదేరే బస్సులు తొలుత ఆలమూరు మండలం చింతలూరు నూకాంబికా అమ్మవారి దర్శనానికి తీసుకెళ్తారు. ఆ తర్వాత పెనుగుదురు నుంచి అమలాపురం వెళ్లే రోడ్డులో గల మట్లపాలెం మహాలక్ష్మి అమ్మవారు ఆలయానికి, అక్కడ నుండి కాకినాడ వారాహి అమ్మవారి ఆలయానికి తీసుకెళతారు. ఇటీవల కాలంలో వారాహి అమ్మవారు విశేష భక్తుల ఆదరణ చూరగొన్నారు. అనంతరం పిఠాపురం పురుహూతిక అమ్మవారి దర్శనం ఉంటుంది. అక్కడ నుండి గొల్లప్రోలు సమీపంలో తాటిపర్తి అపర్ణాదేవి అమ్మవారు, పెద్దాపురం మరిడమ్మ అమ్మవారు దర్శనాలు ఉంటాయి. అయితే ఈ శుక్రవారం మరిడమ్మ ఆలయం మూసి ఉండటం వల్ల దివిలి తొలి తిరుపతి ఆలయానికి తీసుకెళ్తారు. మిగిలిన యాత్రలన్నిటిలో పెద్దాపురం మరిడమ్మ దర్శనం యధావిధిగా ఉంటుంది. ఆ తరువాత కాండ్రకోట నూకాలమ్మ దర్శనం చేసుకుని చివరగా కడియం మండలం కడియపులంక ముసలమ్మ తల్లి ఆలయ దర్శనం కల్పిస్తారు.

**భక్తుల నుంచి ఊహించని స్పందన వచ్చింది**

తొలిసారిగా ఏర్పాటు చేసిన ఆషాఢం అష్టదేవీల దర్శన యాత్రకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందని రావులపాలెం డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం.అచ్యుతాంబ తెలిపారు. ప్రతి శుక్రవారం యాత్ర ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. అయితే మంగళవారం కూడా ఏర్పాటు చేయాలని భక్తుల నుంచి ఫోన్లు వస్తున్నాయని, టికెట్ల బుకింగ్ ను బట్టి మంగళవారం కూడా యాత్ర ఉండేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఏడు బస్సులు రావులపాలెం డిపో నుంచి ఈ శుక్రవారం బయలు దేరుతున్నాయన్నారు. అందులో ఆరు పల్లె వెలుగు బస్సులు కాగా ఒకటి సూపర్ లగ్జరీ బస్సు అని తెలిపారు. పల్లె వెలుగు బస్సుకు ఒక్కొక్కరికి రూ.450 కాగా సూపర్ లగ్జరీ బస్సుకు రూ.625 టికెట్ ధరగా నిర్ణయించినట్లు వివరించారు. శుక్రవారం రావులపాలెం బస్టాండ్ నుంచి మూడు బస్సులు బయలుదేరతాయన్నారు. మిగిలిన నాలుగు బస్సులు కడియపులంక, ఊబలంక, వెదిరేశ్వరం, గోపాలపురం గ్రామాల నుంచి బయలుదేరుతాయని అచ్యుతాంబ తెలిపారు.

## రామలక్ష్మిని భారత్‌కు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** మస్కట్‌లో చిక్కుకున్న అయినవిల్లి మండలం విలస గ్రామానికి చెందిన సవరపు రామలక్ష్మిని స్వదేశానికి తీసుకురావాలన్న విన్నపంపై కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు స్పందించారు. అయినవిల్లి మండలం విలస గ్రామానికిచెందిన సవరపు రామలక్ష్మి మస్కట్లో చిక్కుకుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు తనను రక్షించి స్వదేశానికి తీసుకు రావాలంటూ విలపిస్తూ ఓ వీడియో వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసింది. పశ్చిమగోదా వరి జిల్లాకు చెందిన ఓ ఏజెం ట్ ఈ ఏడాది మార్చి నెలలో ఉపాధి నిమిత్తం రామలక్ష్మిని మస్కట్ పంపాడు. అక్కడ ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఇంటి యజమానులు తిండి సక్రమంగా పెట్టకుండా చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు వాపోయింది. మస్కట్లో రామలక్ష్మి అక్కడి భారత రాయబార కార్యాలయం వద్దకు వెళ్లినా ఎవరూ స్పందించలేదని, అధికారులు ప్రజాప్రతినిధులు తనను రక్షించి స్వదేశానికి తీసురావాలని వేడుకుంది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె కుమారుడు సతీష్ తెలిపాడు.ఈ అంశంపై కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు తక్షణమే స్పందించి భారత రాయబారం కార్యాలయం నుండిరెండురోజులలో ఇండియాకు తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి మరియు డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి వెల్లడించారు.

# ప్రసన్నమూర్తి... పాహిమాం

– కిక్కిరిసిన వాడపల్లి వెంకన్న క్షేత్రం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** చందన స్వరూపుడు కొలువై ఉన్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రం గురువారం వేలాదిమంది భక్తజనంతో కిక్కిరిసింది. దీంతో ఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా ఉదయం నీరాజనం మంత్రపుష్పం, అష్టోత్తర శతనామావళి పూజలు, కళ్యాణం, బాల భోగం, నివేదన, పవళింపు సేవ తదితర కార్యక్రమాలను అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు పర్యవేక్షించారు. అన్నదాన భవన నిర్మాణానికి రాజమండ్రి, ఆర్యాపురం కు చెందిన దాసరి గోపి, సీత భార్గవి దంపతులు రూ.50,116లు; అమలాపురంకు చెందిన యర్రమిల్లి రవికుమార్, వెంకట నాగ మీనాక్షి దంపతులు రూ.50,116లు విరాళం అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ స్వామివారి చిత్రపటం అందించారు.

## రాజవొమ్మంగిలో
## 247 కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

– తాసిల్దార్ సత్యనారాయణ



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో 247 కేజీలు పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు తాసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. గురువారం వారికి వచ్చిన సమాచారం మేరకు నూకాలమ్మ గుడి వీధిలో ఒక ఇంటిలో అనాధరైజ్డ్‌గా నిల్వ ఉంచిన పిడిఎస్ రేషన్ బియ్యం గుర్తించి సీజ్ చేసి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదుచేసామన్నారు.